తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

కూచివారిపల్లి అడవిలో
గున్న ఏనుగు మృతి

చంద్రగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: చిన్నరామాపురం పంచాయతీ, కూచివారిపల్లి సమీప అడవిలో ఏడాది వయస్సు కలిగినగున్న ఏనుగు మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగుచూ సింది. ఏడాది వయస్సు కలిగిన గున్న ఏనుగు కూచి వారిపల్లి అటవీ ప్రాంతం, నాగపట్ల వెస్ట్ బీట్‌లో 20రోజులక్రితం మృతి చెందగా ఎవ్వరూ గుర్తించకపోవడంతో పాడైయింది. దీంతో దుర్వాసనరాగా పశువుల కాపరులు అందించిన సమాచారంతో అటవీశాఖ అధికారులు ఇక్కడిచేరుకుని పోస్టుమార్టం చేయించారు. పూర్తి పరీక్షల అనంతరం వివరాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఓలు సతీష్ రెడ్డి, శివకుమార్, డిఆర్ఓ చక్రపాణి,ఎఫ్ఆర్ఓ దత్తాత్రేయ ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు.

ఎవరికి వారే... 'దేశం' తీరే...!

కార్యకర్తలు సుముఖం - నాయకులు విముఖం

బృందమ్మతో నాయకులు, ఎస్‌సివి నాయుడుతో నాయకులు

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి తెలుగుదేశంలో నాయకుల మధ్యసయోధ్య లేదు. ఆ పార్టీలో మంచి పేరున్న నాయకులున్నా పార్టీ టిక్కెట్టు లొల్లితో ఎవరికి వారు యమునా తీరే అన్నట్లు మారింది. ఈ సమస్యను గుర్తించి పరిష్కరించటంలో ఎందుకో పార్టీ అధినాయకుడు ఉదాసీన వైఖరిని అవలంభిస్తూ కార్యకర్తలను సందిగ్ధంలో పడేస్తున్నారు. 2019 ఎన్నికల్లో కూడా పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు చివరి నిముషం వరకు యువనాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి,మాజీ శాసన సభ్యుడు ఎస్‌సివి నాయుడులను ఊరించి ఊరించి చివరి నిముషంలో ఇద్దరిని కలిపి మాట్లాడకుండా ఏక పక్షంగా నిర్ణయం తీసుకున్నారు. దాంతో పార్టీకి తీరని నష్టం వాటిల్లింది. ప్రస్తుతం కూడా ఇలాగే వ్యవహరిస్తున్నారు.

పుట్టాలమ్మ ఆలయంలో మొక్కు...

శ్రీకాళహస్తి మండలంలోని పుట్టాలమ్మ ఆలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్ మొక్కును తీర్చుకొనుటకు నాయకును ఆహ్వానించారు. పార్టీలోని అందరిని ఆహ్వానించారు.ఆదివారం ఉదయం పుట్టాలమ్మ ఆలయం రాజకీయ నాయకులతో సందడిగా మారింది. అయితే నాయకులు ఎవరికి వారు అన్నట్లు వ్యవహా రించారు. పార్టీలో ఇద్దరు నాయకులు రెండు వర్గాలుగా హాజం య్యారు.కానీ ఎవరికి వారు అన్నట్లు వ్యవహరించారు.అయితే ఈ పరిస్థితి తటస్థంగా అందరూ కావాలనుకునే కార్యకర్తలకు ఇబ్బంది పెట్టింది.నియోజకవర్గంలో రెండు నెలలుగా ఇదే పరిస్థితి చోటు చేసు కుంది. టిక్కెట్ట లొల్లి కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులను మౌనం వహించేటట్లు చేస్తుంది. ఓ వైపు ద్వితీయ శ్రేణి నాయకులు కూడా పెదవి విరిచే పరిస్థితి. ఇప్పటికైనా అధినాయకత్వం స్పందించి పార్టీలోని అందరినిఏకతాటిపై తీసుకురాకుంటేపార్టీ నష్టపోతుందనే వాస్తవాన్ని గుర్తించాల్సి ఉంది. ఆదివారం పార్టీలో బృందమ్మతో పాటు మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, తాటిపర్తి ఈశ్వరరెడ్డి, పాపిరెడ్డి,ధనంజయులు నాయుడు, మునిరాజానాయుడు, సుదర్శనం రెడ్డి, జడ్‌పిటిసి సుబ్బారెడ్డి,ఎస్‌సివి నాయుడు తో పాటు మాజీ ఎంఎల్‌ఏ సత్రవాడ మునిరామయ్య, జగన్నాధంనాయుడు, సత్రవాడ ప్రవీణ్, ప్రకాష్‌నాయుడు, ప్రసాద్ నాయుడు, గాలి మురళినాయుడు, వెంకట్రామయ్య,మణి యాదవ్, మునిరాజానాయుడులు ఉన్నారు. కార్యకర్తలు ఎవరితో మాట్లాడితే ఏమో అని మొహం చాటేసారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల
జాడ ఎక్కడ.....?.

అవగాహన లేక ధాన్యంను తక్కువ ధరలకు అమ్ముకొంటున్న అన్నదాతలు

నిల్వ ఉంచుకోనేందుకు వసతి లేక రోడ్డు పై దాన్యం కుప్ప పోసిన రైతులు

వెంకటగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లోని అన్నదాతలు ఎండ వాన రాత్రి పగలు తేడా లేకుండా శ్రమించి తీరా పండించిన వరి పంటను నిల్వ చేసుకోని మంచి గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలనే ఆశ ప్రతి రైతుకు ఉన్న ధాన్యంను నిల్వ చేసుకోనేందు కోసం వసతులు లేక అవస్థలు పడుతున్నారు. కల్లాల్లో, రోడ్లపై ధాన్యంను నిల్వ చేసుకోని దళారులకు తక్కువ ధరలకు తెగ అమ్ముకుంటున్నారు. మంచి ధరలు వచ్చేవరకు ధాన్యంను నిల్వ ఉంచలేక, అవగాహనలేక దళారులకు తక్కువ ధరలకు అమ్ముకొంటున్నట్లు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంకటగిరి,దక్కిలి,బాలాయపల్లి మండలాల్లో ముందస్తుగా కొద్ది మంది రైతులకు వరి పంట చేతి వచ్చింది. అయితే ప్రభుత్వం ఇంత వరకు కోనుగోలు కేంద్రాల ఏర్పాటుపై రైతులకు అవగాహన లేక పోవడంతో తాము కష్టించి వరి పంటను తక్కువ ధరలకు దళారులకు అమ్ముకొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ధాన్యంకు మాత్రం అనుకున్న ధరలు లేకపోవడం దారుణం అని అన్నదాతలు వాపోతున్నారు.బయట ప్రాంతాలకు చెందిన దళారులు రైతులు పండించిన వరి పంటను పొలాలు వద్దనే తక్కువ ధరలకు కోనుగోలు చేసి జేబులు నింపుకొంటున్నారు.అంతే కాకుండా పంట నాణ్యత లేదంటూ కోసరులు పేరుతో రైతులను మోసం చేసి ధాన్యం దోచుకొంటున్నారు. అంతే కాకుండా రైతులు పండించిన ధాన్యంను నిల్వ చేసుకోనేందుకు మూడు మండలాల్లో గోడౌన్లు లేకపోవడంతో వర్షం వస్తే ధాన్యం చేడిపోతుందనే కారణంగా రైతులు తామ పంటను పొలాల్లోనే దళారులకు అమ్మకోక తప్పడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాదికారులు చొరవ తీసుకోని ప్రతి మండలంలో రాయితీలతో ధాన్యం నిల్వ చేసుకొనే గోడౌన్‌లను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేం ద్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని రైతన్నలు కోరుతున్నారు.

స్థానికత కలిసివస్తుందా !

' దేశం' టిక్కెట్ రేసులో సురేంద్ర ముందడుగు



మాజీ మంత్రి నారాయణతో డాక్టర్ సురేంద్ర

పుంగనూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : చిత్తూరు తెలుగుదేశం ఎంపి అభ్యర్థిత్వం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న డాక్టర్ సురేంద్ర టిక్కెట్ దక్కిం చుకోడానికి ఒక్కో అడుగు ముందుకు వేస్తూ పలువురి మద్దతు కూడగడుతున్నారు.ఇటీవల మాజీమంత్రి నారాయణను డాక్టర్ సురేంద్ర కలసి టిక్కెట్టు కోసం తను గతంలోనే లోకేష్ పాదయాత్రలో దరఖాస్తు చేసుకున్న విషయాన్ని వివరించారు.టిక్కెట్ విషయం లో ఎప్పుడూ స్థానిక సంప్ర దాయాన్ని పాటించే తెలుగుదేశం అధిష్టానానికి ఇంతవరకు అందిన ఎంపి టిక్కెట్టు కోసం అభ్యర్థిత్వాల జాబితాలో డాక్టర్ సురేంద్ర మినహా మరెవరూ జిల్లా వాసులు కాకపోవడం గమనార్హం.అయితే, పార్టీకి అండగా ఉంటూ చంద్ర బాబునాయుడుతో సన్నిహిత సంబంధాలున్న ఎన్నారైను పోటీచేయించడానికి కూడా మరోవైపు పార్టీలో ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు ఎంపిగా ఉన్న వైకాపా నేత ఎన్.రెడ్డెప్పకు మరోసారి వైకాపాలో టిక్కెట్టు ఖరారు అయింది. గత ఎన్నికలలో రెడ్డెప్ప గెలుపు బాధ్యతను తన భుజాలపై వేసుకున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనలతోనే మరోసారి రెడ్డెప్పకు టిక్కెట్టును సిఎం జగన్మోహన్‌రెడ్డి ఖరారు చేశారు. ఈక్రమంలో బలమైన నాయకుని మద్దతుగలరెడ్డెప్పపై పోటీచేసేందుకు అంగబలంతో పాటూ అర్థ బలం కూడా అవసరం కావడంతో,అన్ని విధాలా సమర్ధుడైన అభ్యర్థి కోసం తెలుగుదేశం కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో చౌడేపల్లికి చెందినవాడు, తెలం గాణలో వైద్యవృత్తిలో ఉండడంతో పాటుసమాజంలో మంచి ఆర్థికస్థోమత వున్న డాక్టర్ సురేంద్ర తరపున మాజీ మంత్రి నారాయణ వద్దనుంచి కూడా ప్రతిపా దనలు వెళ్ళాయని తెలుస్తోంది. మరోవైపు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుని వైపు నుంచి కూడా డాక్టర్ సురేంద్రకు అవకాశం కోసం ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.ఈక్రమంలో డాక్టర్ సురేంద్రకు ఇప్పటికే జిల్లాలోని డాక్టర్లసంఘాలు మద్దతుగా నిలుస్తున్నాయి.ఇప్పటి వరకు అభ్యర్థుల విషయంలో ఎటువంటి ప్రకటన చేయని తెలుగుదేశం ఎవరికి టిక్కెట్ కేటాయిస్తుందో చూడాలి.

ఆటో బోల్తా : 9మందికి గాయాలు

-నలుగురి పరిస్థితి విషమం

చౌడేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఆటో బోల్తా పడి 9మందికి గాయాలైన సంఘటన ఆదివారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని గడ్డంవారిపల్లి పంచాయతీ పెద్దకంపల్లికి చెందిన కూలీలు దాదేపల్లికి ప్రయాణీకులను తరలించే ఆటోలో వెళుతుండగా మార్గమద్యలోని ట్రాన్స్‌ఫార్మర్ మిట్ట వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పెద్దకంపల్లికి చెందిన ఆర్.నరసింహులు(50), ఆర్.శంకరమ్మ(48), సి.లక్ష్మమ్మ(55), పి.నారాయణమ్మ(60), గుర్రమ్మ(65), మునెమ్మ(45), సమ్మూభాయి(40), కె.కేశవ(42), దుర్గసముద్రం పంచాయతీ దాదేపల్లికి చెందిన ముసాయిద్(40)లకు గాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని చుట్టుపక్కల వారు స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడ నరసింహులు, శంకరమ్మ, ముసాయిద్, నారాయణమ్మల ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 108సిబ్బంది చిరంజీవి, చిట్టిబాబుల ద్వారా పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య

శశి ఫైల్‌ఫోటో

తిరుపతి క్రైం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర అగ్రికల్చర్ యూనివర్సిటీలోని ప్రియదర్శిని హాస్టల్‌లో మొదటి అంతస్తులో ఉరివేసుకుని పాలిటెక్నిక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం వేణుగోపాల్ పురంకు చెందిన విద్యార్థి టి.శశి(17)గా గుర్తించారు. పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి అన్ని సబ్జెక్టులలో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ప్రవల్లిక, వర్ధిని, విష్ణుప్రియలతో రూములో కలిసే ఉంటున్న విద్యార్థులు అర్ధరాత్రి వరకు చదువుకున్న తోటి విద్యార్థులు ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో నిద్ర లేచి చూడడంతో ఉరివేసుకున్నట్లు గ్రహించి కేర్ టేకర్ కుమారికి సమా చారం అందించారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ వి. రమణ పోలీసులకు విషయం తెలిపారు. తిరుపతి రూరల్ పోలీసులుతో పాటు మహిళ ఎస్ఐ అరుణ ఆధ్వర్యంలో విచారణ చేసారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలోకి మునిగారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నమితతం తిరుపతి రుయా మార్చురికి తరలించే పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు.

శోకసముద్రంలో వేణుగోపాలపురం

వెదురుకుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

శ్రీ వెంకటేశ్వర అగ్రికల్చర్ యూనివర్సిటీ పాలిటెక్నికల్ మెదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శశి(17) హాస్టల్లో ఆత్మహత్య చేసుకున్న సమాచారం తెలిసి వేణుగోపాలపురం శోకసముద్రంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం తిరుమలయ్యపల్లె పంచాయితీ పరిధిలోని వేణుగోపాలపురం దళితవాడకు చెందిన మమత, గోవిందయ్య దంపతులకు భార్గవి, శశి ఇద్దరు కుమార్తెలు. రెండవ కుమార్తె శశి పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం తిరుపతి ఎస్‌వి.అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రియదర్శిని హాస్టల్లో చదువుతున్నదని చెప్పారు. కాగా పరీక్షలలో అన్ని సబ్జెక్టులు తప్పిన సమాచారం తెలిసి మందలించినట్టు తెలిసింది. దీంతో మనస్థాపకంకు గురైట్లు ఆత్మహత్య చేసుకుందని ఆవేదనతో తెలిపారు.

గూబలవారిపల్లె వద్ద ఏనుగుల గుంపు దాడులు

మామిడి, కొబ్బరి, వరి పంటలు ధ్వంసం

ఐరాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మండలంలోని గూబలవారిపల్లె సమీపంలోని పంటపొలాలపై ఏనుగుల గుంపు శనివారం రాత్రి దాడుల చేసి పలువురు రైతులకు చెందిన పంట పొలాలను ధ్వసం చేశాయి. గూబలవారిపల్లె సమీపంలోని అటవీ ప్రాంతం నుండి ఏడు ఏనుగుల గుంపు శనివారం రాత్రి గూబలవారిపల్లె పరిసరాలకు చేరుకుని పంటలపై దాడులు చేశాయి. ఈసందర్భంగా గూబలవారిపల్లెకు చెందిన చంద్రయ్యకు చెందిన కొబ్బరి, మామిడి తోటను, గుర్రప్పకు చెందిన కొబ్బరితోటను ధ్వసం చేశాయి. అలాగే కౌలు రైతులు కిరణ్,హనుమంతులకు చెందిన చెందిన మామిడి, వరి పంటలను ధ్ వంసం చేశాయి. ఈఏనుగుల గుంపు దాడుల్లో సుమారు 40 వేల రూపాయల విలువగల పంటనష్టం జరిగినట్లు తెలుస్తోంది. దాడుల అనంతరం ఏనుగుల గుంపు కల్లూరు రిజర్వ్ పారెస్ట్‌లోకి వెళ్ళిపోయినట్లు స్థానిక రైతులు తెలిపారు. ఇదిలా వుండగా తరచూ మండలంలోని పలు ప్రాంతంలోని గ్రామాల రైతుల పంట పొలాలపై ఏనుగుల దాడులు చేసి పంటలకు నష్ట్ం కలిగిస్తుడడంతో రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తెదేపా నేతలపై అక్రమ కేసులు.. రౌడీషీట్లు ఎత్తివేయాలి

రాష్ట్ర డిజిపి, ప్రధాన ఎన్నికల అధికారులకు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు లేఖ !!



కుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నేతలపై వైకాపా నేతల ప్రోద్బలంతో నమోదైన అక్రమ కేసులు, రౌడీషీట్లను ఎత్తివేయాలని కోరుతూ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర డిజిపి రాజేం ద్రనాథ్‌రెడ్డి, కేం ద్ర, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులు, చిత్తూరు జిల్లా ఎస్పీకి లేఖ రాశారు. తాను 1989నుంచి కుప్పం నుంచిప్రాతినిధ్యం వహిస్తున్నానన్నారు. అయితే ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఆ పార్టీ నేతల ఆదేశాలతో కుప్పంలో పోలీసులు తమ పార్టీ నేతలపై కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీషీట్లు తెరవడం దారుణమన్నారు. తెదేపాలో యాక్టివ్‌గా ఉన్న నేతల పట్ల వైఎస్సార్సీ నేతల ప్రోద్బలంతో కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యం, శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం కల్పించడమమేనన్నారు. ప్రభుత్వంపై శాంతియుతంగా నిరసన తెలపడం ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కు అన్నారు. భారతదేశం కూడా స్వాతంత్ర్యాన్ని అహింస మార్గంలోనే సాధించిందనే విషయం గుర్తు చేశారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో రాజ్‌కుమార్, కన్నన్, అప్పు అలియాస్ ముఖేష్, సుజిత్, దిలీప్, రామకుప్పం మండలంలో గజేంద్ర, మనోహర్, జయశంకర్, శంకర్ చలం, రాజమణి అనే తెదేపా నేతలపై పోలీసులు రౌడీషీట్లు తెరచి వేధిస్తున్నట్లు పేర్కొన్నారు. కొంతమంది పోలీసులు, వైఎస్సార్సీ ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటోందన్నారు. కుప్పం నియోజకవర్గంలో తెదేపా నేతలపై తెరచిన రౌడీషీట్లు, అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ప్రాథమిక హక్కులను కాపాడాలని లేఖలో పేర్కొన్నారు.

తిరుచ్చిపై "రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు"

29 నుండి మార్చి 8 వరకు
కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు
22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

4లో

పనబాక వైపు బాలచంద్రుని చూపు..!

- మలుపు తిరగనున్న పేట రాజకీయం
- పట్టుకోసం ఎమ్మెల్యే పావులు
- వైసీపీ పట్టు సడలేనా, టీడీపీ బలపడేనా

నాయుడుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సూళ్లూరుపేట రాజకీయాల్లో భారీమార్పులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలోని బలమైన క్యాడర్ కలిగిన నాయకుల మధ్య చోటుచేసుకుంటున్న విభేదాలు రాజకీయ మార్పులకు నాంది పలికే అవ కాశాలున్నట్లు నియోజకవర్గంలోజోరుగా ప్రచారం ఊపందుకుంది. సూళ్లూరు పేట తెలుగుదేశం అభ్యర్థిగా పనబాకకృష్ణయ్యకు టికెట్ ఖరారవ ్రతుందన్న ఊహాగానాలనేపథ్యంలోరాజకీయ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నట్లు గా పలువురు చర్చించుకుంటున్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ బాలచంద్రారెడ్డి పనబాక వర్గానికి సూళ్లూరుపేట సీటు కేటాయిస్తే ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధపడినట్లు కూడా విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదే విషయాన్ని కిలివేటి ముందు సైతం తనమనసు లోని మాటను కుండ బద్దలుకొట్టినట్లుగా చెప్పా రని బాల చంద్రారెడ్డి సన్నిహితులు సైతం చెబుతున్నారు. గతంలో కిలివేటి గెలుపులో ప్రధాన భూమిక పోషించి ఆయనకు అన్నింటా సహాయ సహకారాలుగా ఉండే బాలచంద్రారెడ్డి పార్టీ మార్పు జరిగితే వైసీపీలో ఏర్పడే సందిగ్ధ పరిస్థితులు ఎదుర్కొనేందుకు సంజీవయ్య చాపకింద నీరులా పావులు కదుపుతున్నారు. బాలచంద్రుడు పార్టీమారే అవకాశం ఉందన్న వార్తలకు మరింత బలం చేకూరు తోంది. నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, నాయుడు పేట మున్సిపాలిటీలతో పాటు దొరవారి సత్రం,చిట్టమూరుమండలాల్లో బలమైన క్యాడర్ ఉన్న దువ్వూరు పార్టీ మారితే రాజకీయంగా, ఆర్థికంగా కిలివేటిని దెబ్బతీసేందుకు అవకాశాలు లేకపోలేదు.గతంలోబాలచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో పనబాకతో కలిసి పనిచేసి సహాయ సహకా రాలుఅందించిఉన్నారు. దాంతోపాటు చిట్టమూరు మండలంలో బాలచంద్రారెడ్డికి సంబంధించిన వివాదాస్పద భూములకు రక్షగా పనబాక కృష్ణయ్య తమవంతు పాత్ర పోషించి వెన్నుదన్నుగా నిలిచారు. దీనికితోడు సూళ్లూరుపేటనియోజకవర్గ వైసీపీలో ప్రస్తుతం నడుస్తున్న వర్గపోరు, ఎమ్మెల్యే సంజీవయ్య వైఖరితో బాలచంద్రారెడ్డి తన పాత శ్రేయోభిలాషి అయిన పనబాక కృష్ణయ్యకు తనవంతు సహాయం అందించేందుకు సిద్ధపడుతున్నట్లు కూడా తెలుస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే సంజీవయ్య రెండు పర్యాయాలు సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్‌గా బాలచంద్రారెడ్డికి రాజకీయ ప్రాధాన్యతనిచ్చి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే తర్వాతి స్థానాన్ని, గౌరవాన్ని కల్పించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ నాయకుల మధ్య అంతర్గత విభేదాలు అధిష్టానం దృష్టికి వెళ్లడంతో సమన్వ యంతో పనిచేసి కిలివేటిగెలుపునకు సహకరిం చాలని ఇటీవలవైసీపీ అగ్రనాయకత్వం సూచిం చింది. నాటి నుంచి ఇప్పటివరకు ఎక్కడా కిలివేటితోకలిసి కార్యక్రమాల్లో బాల చంద్రారెడ్డి ప్రత్యక్షంగా పాలుపంచుకోవడం ఆయనపై వస్తున్న విమర్శలకు మరింత బలం చేకూరేలా ఉంది.మరోవైపు ఇప్పటికే పనబాకకు సూళ్లూ రుపేట టిడిపి అభ్యర్థిత్వం ఖరారు చేస్తారన్న వార్తలవినిపిస్తున్నాయి. ఇరువురు మధ్య రహస్య మంతనాలు జరిగినట్లు వస్తున్న వార్తలను కూడా బాలచంద్రారెడ్డి ఖండించకపోవడంపై పలు ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏదిఏమైనా రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరన్న చందంగా మార్పులు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు సైతం భావిస్తున్నారు. నియోజక వర్గంలో బాలచంద్రారెడ్డి ఎమ్మెల్యేతో కలిసి పనిచేస్తే విమర్శలకు చెక్‌పెట్టే అవకాశం ఉన్నా ఆ దిశగా ముందుకు సాగడం లేదు. 2024 ఎన్నికల్లో సూళ్లూరుపేట రాజకీయాల్లో ఎటువంటి మలుపులు, మార్పులు చోటుచేసు కోనున్నాయో వేచి చూడాల్సి ఉంది.

బిజెపి పార్టీచే ప్రజాపోరు కార్యక్రమం

కుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో ఈనెల 23వతేది నుంచి ప్రజాపోరు కార్యక్రమం చేపట్టనున్నట్లు కుప్పం అసెంబ్లీ కన్వీనర్ శివశంకర్ తెలిపారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22న నెల్లూరులో బూత్‌స్థాయి నేతల సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మధ్య ప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్ చౌహాన్ హాజరవుతారన్నారు. కాగా వచ్చే ఎన్నికల్లో పొత్తు ఉన్నా లేకున్నా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లకు 65మంది ఎంపిక

కుప్పంరూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సాయిమాతా సేవా ట్రస్ట్, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థచే ఆదివారం కుప్పంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 189మందికి కంటి పరీక్షలు జరిపి వారిలో ఉచిత ఆపరేషన్లకు 65మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైద్య బృందం శివప్రకాష్, ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు, మునస్వామి, శివశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చంద్రబాబు తరపున ఆర్థికసాయం

శాంతిపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని వెంకటేపల్లి గ్రామంలో మాజీ వార్డు సభ్యుడు శంకరప్ప తల్లి వెంకటలక్ష్మమ్మ మృతి చెందారు. అలాగే వెంకటాపురంలో చిన్నమ్మ మృతి చెందారు. వీరి అంత్యక్రియలకు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు తరపున పదివేల రూపాయల సాయం అందించారు. కార్యక్రమాల్లో తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నేతలు గిరిధర్, చంద్ర, రుద్రప్ప, మణి, గోపి, ఎల్.జయరాంరెడ్డి, రాజారెడ్డి, రమేష్, నాగరాజు, కేశవులు పాల్గొన్నారు.

కుప్పంరూరల్ : మండలంలోని గోనుగూరు మాజీ సర్పంచ్ రవి తండ్రి చిన్నసా ్వమి మృతి చెందారు. దీంతో మాజీ ఎంపిపిలు చౌడప్ప, డా॥ వెంకటేష్, విస్తరణ కమిటీ సభ్యుడు కె.కన్నన్,నేతలు శరవణ, వేలు తదితరులు హాజరై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తరపున పదివేల సాయంను అందించారు.

చంద్రబాబుతోనే యువత భవితకు బంగారుబాట

– ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

రామకుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాష్ట్రంలోని యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసేది తెదేపా అధినేత చంద్రబాబు నాయుడేననిఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం రామకుప్పంలో జరిగిన యువత ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఏటా జాబ్ కేలండర్ ప్రకటిస్తామని, మెగా డిఎస్సీ నిర్వహిస్తామని సిఎం అయ్యాక యువతను మోసం చేశారన్నారు. కార్పోరేషన్ల ద్వారా యువతకు అందాల్సిన స్వయం ఉపాధి రుణాల ఊసే లేకుండా పోయిందన్నారు. మరోమారు అధికారం కోసం అబద్ధపు హామీలతో సిఎం జగన్ ఎన్నికలకు సిద్ధమవుతున్నారన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలో రాగానే ఏటా జాబ్ కేలండర్‌తో పాటు నిరుద్యోగ యువతకు ప్రతి నెలా 3వేల భృతి, ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. యువతకోసం పరిశ్రమలు సైతం తెచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, తెలుగుయువత అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం, వెంకటేష్, శంకర్‌చలం, మణి, పార్థ, జ్ఞానశేఖర్, వెంకటరమణ, మంజునాథ్, ఆదిల్, విజయ్‌కుమార్, అవినాష్, సతీష్, మురళి పాల్గొన్నారు.

కె.పట్నంలో టీడీపీ అభ్యర్థి మురళి ఇంటింటి ప్రచారం

తవణంపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతునిచ్చి పూతలపట్టు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీలో గెలిపించాలని కోరుతూ ఆపార్టీ అభ్యర్థి డాక్టర్ కె.మురళీమోహన్ కె.పట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈమేరకు ఐరాల క్రాస్‌లోని సీడీఎం కళ్యాణ మండపం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి కె.పట్నం పంచాయతీ పరిధిలోని సిద్ధంపల్లె, క్రాస్‌రోడ్, పైపల్లె, కాణిపాకం పట్నం గ్రామాలలో మండల టీడీపీ,జనసేన నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ టీడీపీ మద్దతునిచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈమేరకు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దిలీప్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి మధుకుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మాజీ జడ్పీటీసీలు కోదండయ్య, వెంకటేశ్వర చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోహన్‌నాయుడు, సునీల్ చౌదరి,నాయకులు కిరణ్‌చౌదరి, వినాయకం, చిట్టెమ్మ, లవకుమార్, గోపీ, భాస్కర్, ఏకాంబరనాయుడు, షబ్బీర్‌బాషా, గాంధీ, శరవణకుమార్, జయపాల్, అరగొండ గోపీ, శరత్‌నా యుడు, డిల్లీ, హరీష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

దివంగత నటుడు తారకరత్నకు ఘన నివాళులు

కుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నటుడు దివంగత నందమూరి తారకరత్న ప్రథమ వర్ధంతిని స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా తారకరత్న చిత్రపటానికి పూజలు చేశారు. నటుడు తారకరత్న గుండెపోటుకు గురై మృత్యువుతో చివరి దాకా పోరాడి తనువు చాలించడం బాధాకరమన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమాల్లో తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు అరుణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రతాప్, తెలుగుమహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు అనసూయ, ఉమాపతి, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు కుప్పం నుంచి తరలిన కార్యకర్తలు

కుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిద్ధం బహిరంగసభకు కుప్పం నుంచి ఎమ్మెల్సీ భరత్ అధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు 30 బస్సుల్లో బయలుదేరారు. ఆదివారం రాత్రి నుంచే నాలుగు మండలాలు, కుప్పం మున్సిపాలిటీనుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరాయి. ఆదివారం రాత్రి మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ జెండా ఊపి బస్సులు ప్రారంభించారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం – బిసి సెల్ అధ్యక్షుడు మురళి

కుప్పంరూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షుడు జెఎంసి మురళి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బిడిచేన్లు పంచాయతీ 151వ బూత్‌లో తెలుగుయువత, బెంగళూరు టిడిఎ ఫోరంసభ్యులుసమావేశమయ్యారు.గతంలో చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు కుప్పంలో జరిగిన అభివృద్ధి వివరించారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు ప్రజలు సహకరించాలని కోరారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

రాప్తాడు " సిద్ధం " సభకు తరలిన వైకాపా నాయకులు

చౌడేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా రాప్తాడులో జరుగుతున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి " సిద్ధం "సభకు మండలం నుంచి వైకాపా నాయకులు తరలివెళ్ళారు. ఉదయాన్నే మండలంలోని 19పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళారు. స్థానిక మండల పరిపాలనా భవనం వద్ద మండల వైకాపా అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు, ఎంపిపి గాజుల రామమూర్తి, ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నరసింహులుయాదవ్‌లు వాహనాల వద్ద జెండాను ఊపి ప్రారంభించారు. మండలంలోని వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు అధిక సంఖ్యలో సిద్ధం సభకు తరలివెళ్ళారు.

రాప్తాడు సభకు సదుం నుంచి వైసీపీ శ్రేణులు

సదుం ఫిబ్రవరి18ప్రభాతవార్త

మండల పరిదిలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభలోపాల్గొనేందుకు తరలివెళ్లారు. అనంతపురం జిల్లా ఇన్‌చార్జి మంత్రి,సదుం సొంత మండలంకు చెందినమంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆద్వ ర్యంలో పలు వాహనాల్లో తరలివె ళ్లారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి,ఎంపీపీ ఎల్లప్ప, మండల వైకాపా ఇన్‌చార్జి రెడ్డెప్పరెడ్డి, సదుం మండల సచివాలయాల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పుట్రాజు, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటస్వామి, సదుం,ఊటుపల్లె, నడిగడ్డ ,79ఏచింతమాకులపల్లె సర్పంచిలు ఉషారాణి, శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి,మల్లికార్జుననాయుడు, సదుం ఎంపీటీసీ ఆనంద తదితరులు అనుచరులతో తరలి వెళ్లారు.

కాణిపాకంలో ఘనంగా మధ్వాచార్యుల జయంతి వేడుకలు

కాణిపాకం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

ద్వైత సిద్ధాంతాన్ని బోధించిన మతాచార్యులు మధ్వాచార్యులు జయంతి వేడుకలను ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు దేవస్థానం వద్ద మధ్వాచార్యుల జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా మధ్వాచార్యుల చిత్రపటాన్ని వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటేశు, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగమ్మ విగ్రహ ప్రతిష్ట

రామకుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని కంబాలదేవునిపల్లిలో ఆదివారం నాగమ్మ విగ్రహ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన విజయకుమార్‌రెడ్డి, కల్పన దంపతులు గ్రామస్తుల సహకారంతో ప్రతిష్ట చేశారు. ఈసందర్భంగా కలశ స్థాపన, గణపతి హోమం, కుంబాభిషేకం, గోపూజ నిర్వహించారు. మహిళలకు పసుపు కుంకుమ, సారె అందించారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

ఇంటింటి ప్రచారంలో గణపర్తి

చిట్టమూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

గూడూరు తెలుగుదేశం అభ్యర్థి పాశింసునీల్‌కుమార్‌కు మద్దతుగామండల తెలుగుదేశం కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు ఆదివారం మండల పరిధిలోని ఆలేటపాడులో ప్రచారం చేశారు.బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణపర్తి గోపాల్ నాయుడు,గణపర్తిబాబునాయుడు, అరవపాలెం సర్పంచ్ రాజేష్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లూరు మణి, స్థానిక నాయకులు నట్టం బాబు, సుధాకర్‌రెడ్డి, ఈగా రాజయ్య, ఈగా నాగయ్య, కోడివాక మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

20న మెగా రక్తదాన శిబిరం

కోట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఈ నెల 20న నేదురుమల్లిజనార్ధన్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని విద్యానగర్‌లోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్‌లో మెగా రక్తదానశిబిరాన్ని నేదురు మల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి చెప్పారు. ఆయనఎన్‌బికెఆర్ కళాశా లలో విలేకరులతోమాట్లాడుతూనేదురుమల్లిఫౌండేషన్‌ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రారంభి స్తారని చెప్పారు.

హామీలు బడాయి -సర్కారు బకాయి : యు.టి.ఎఫ్

కోట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సమయంలో అధికారాన్ని చేపట్టడమే లక్ష్యంగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో హామీలు గుప్పించారని కోట మండల యుటిఎఫ్ అధ్యక్షులు ముప్పల మనోహర్ విమర్శించారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సామాన్యుల నుంచి ఉద్యోగుల వరకు సామాజిక వర్గాల వారీగాఅందరినీ నమ్మించారని విమర్శించారు.పింఛన్‌దారులకు ప్రభుత్వం 11పవేతన, డిఆర్‌బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

శ్రీచెంగాళమ్మకు బంగారు కాసులదండ బహూకరణ

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సూళ్లూరుపేటశ్రీచెంగాళమాతపరమేశ్వరిదేవికి సూళ్లూరుపేటకు చెందిన ఎస్.ఏడు కొండలు కుటుంబసభ్యులుబంగారుకాసులదండను దేవస్థానం ఛైర్మన్ దువ్వూరు బాల చంద్రారెడ్డి చేతులు మీదుగా అసిస్టెంట్ కమి షనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లుకు అందజే శారు. 95 గ్రాముల ఈ హారాన్నిఅమ్మణ్ణికి వారు సమర్పించారు. అలాగే శ్రీసిటీకి చెందిన శంకర్ బంగారు తాళిబొట్లు రెండు, నల్లపూసల దండ మొత్తం ఏడు గ్రాములు అమ్మణ్ణికి బహూక రించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి గెలుపుకోసం కృషి చేద్దాం | ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

గూడూరు మండలం కామాక్షి నగర్‌లో గూడూరు రూరల్ మండల ఎన్నికల సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేరిగ మురళీధర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలోవైసిపినిౌ ౧లిపించా లనికోరారు. తిరిగి జగన్‌మోహన్ రెడ్డిని సిఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. పార్టీలకతీతంగా సంక్షేమపథకాలు అందించడం జగన్మోహన్ రెడ్డికి సాధ్యపడు తుందన్నారు. ఈ సమావేశంలో వైసిపి సిఈసి సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, స్వచ్ఛంద్ర ఛైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, గూడూరు రూరల్ అధ్యక్షుడు మల్లు విజయ్ కుమార్ రెడ్డి, చేవురు విజయమోహన్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కోడూరు మీరా రెడ్డి, కోడూరు కల్పలత, ఎద్దల సురేంద్ర రెడ్డి, రాజా రెడ్డి, మెట్టరాధారెడ్డి,బొమ్మిడిశ్రీనివాసులు,మనుబోలుసతీష్‌రెడ్డి,ఎంపిపిగురవయ్య,నాసిన నాగులు,బట్ట గోపీయాదవ్,అట్లా శ్రీనివాసులు రెడ్డి, శ్రీకి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలుతున్న వెండి పట్టివేత

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌లోశనివారం రాత్రి చెన్నై నుంచి అక్రమంగా తీసుకొ స్తున్న ఐదు కేజీల వెండిని సూళ్లూరుపేట రైల్వే పోలీసులు తనిఖీలలో భాగంగా పట్టుకున్నారు. చెన్నై నుంచి మెమో రైలులో ఎటువంటి బిల్లులు లేకుండా తీసుకొస్తున్న వెండిని ఎన్నికల ప్రక్రియలో భాగంగా రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానించి వెండినితీసుకొస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. ఇతని వద్ద నుంచి సుమారు ఐదు కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ మొత్తాన్ని గూడూరు రైల్వే పోలీసుస్టేషన్‌కుతరలించినట్లు సమాచారం. స్థానికంగా కొంతమందివ్యాపారులు చెన్నైనుంచివెండి తీసుకొచ్చిబిల్లులు లేకుండా విక్రయి స్తుంటారు. ఎన్నడూ లేనివిధంగా రైలులో తీసుకొస్తున్న వెండిని పట్టుకోవడం పట్టణంలో సంచలనంగా మారింది.

యాచేంద్రతో రాంకుమార్ రెడ్డి భేటీ

వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

త్వరలో జరిగేఎన్నికలపై చర్చించేందుకు ఎస్‌విబిసి ఛైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణ యాచేంద్రతో వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. పార్టీ గెలుపు కోసంఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని సాయి కృష్ణను నేదురుమల్లి కోరారు.ఆయన వెంట బిసి సంఘం నాయకుడు ఆవుల వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు ఉన్నారు.

అమలు చేయలేని హామీ ఇస్తున్న చంద్రబాబు

నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులునేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలి పారు. స్థానిక ఎన్‌జేఆర్ భవనంలో వెంకటగిరి మున్సిపాలిటీలోని వైఎస్‌ఆర్‌సిపి నాయకులకు వార్డు కౌన్సిలర్లకు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు తండ్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, రాజ్యలక్ష్మిమ్మ బాటలోనే వెంకటగిరి ఆదర్శంగా తీర్చిదిద్దుకుంటామనితెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం అనుభవం ఉన్న వ్యక్తి అని చంద్రబాబు నాయుడుకి ప్రజలు పట్టం కడితే ప్రజలను మోసం చేశారన్నారు. ఎస్‌విబిసి ఛైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణ యాచేంద్ర మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గంలో సమర్ధవంతమైన నాయకుడైన నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డిని నియమించారన్నారు.

విస్తృతంగా జనసేన,టిడిపి ప్రచారం

బాలాయపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

జనసేన మండల అధ్యక్షుడు పగడాల వెంకటరమణ ఆధ్వర్యంలో అలిమిలి పంచాయితీ అంబలపూడిలో జనంలోకి జనసేన గడపగడపకి, బాబు ష్యురిటీ భవిష్యత్ గ్యారంటీ ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వాలను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా జనసేన సమన్వయకర్త గూడూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామానికి త్రాగునీరు, సాగునీరు,కావాలనిగ్రామస్తులుడిమాండ్‌చేసారు.కార్యక్రమంలోజనసేన నాయకులు మండల ఉపాధ్యక్షులు అడసలపల్లి వినోద్ కుమార్, కార్యదర్శి పల్లిపాటి రూపేష్ కుమార్, నరసింహ, కోటి,రాజేష్, మన్మధ, వంశీ, హరిశేఖర్, మహేంద్ర, హర్ష, ప్రభాకర్, లోకేష్, గౌతమ్, జూకోటి, శంకర్, విష్ణు, మురళి, సురేష్, సాయి, శివకృష్ణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కోటలో యోగా శిక్షణ తరగతలు ప్రారంభం

కోట,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కోటలోని శ్రీ కోటమ్మఆలయంలో ఆదివారం యోగా శిక్షణ తరగతులను ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. విద్యానగర్ చెందిన సాయి సుధా,ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 530నుంచి 6.30 వరకు ఈ శిక్షణ తరగతలు నిర్వహిస్తారని తెలిపారు. శ్వాస మీద ధ్యాస, మనసు ప్రశాంత, మానసిక ఒత్తిడిని తగ్గించుట, మనసును ఏకగ్రతగా ఉంచుకొనుట,సులభమైన పద్ధతిలో వ్యాయామం, చేయుట,ఆరోగ్య సమస్యలను దీర్ఘకాలి కంగా తగ్గించుకునే విధంగా ఈ శిక్షణ తరగతలు ఉంటాయని జగన్మోహన్ రెడ్డి వివరించారు. సువిశాలమైన ఆహ్లాదకరమైన వాతవరణంలో కోట ప్రజలకు అందిస్తున్న తరగతలను సద్వినియెగం చేసుకోవా లని ఆయన కోరారు. బీపి,షుగర్, ఉన్న వారు నిత్యం యెగాచేస్తేకొన్ని రోజులకు మాత్రలను కూడావేసు కొవాల్సిన అవసరంఉండదన్నారు.వివరాలకు 9959453657,9902033669 నవంబర్లను సంప్రదిచగలరు.

నేడు గూడూరులో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్

– హాజరు కానున్న తిరుపతి కలెక్టర్ లక్ష్మీషా

– ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌ను సద్వినియోగం చేసుకోండి – ఆర్డీఓ

గూడూరు రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

గూడూరులోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్న ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌కు తిరుపతి జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీషా హాజరవుతారని ఆర్డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులతో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమాన్ని గూడూరు డివిజన్‌లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ కోరారు. ఈ స్పందన కార్యక్రమంలో అర్జీదారులు ఇచ్చే ప్రతి అర్జీని జిల్లా కలెక్టర్ స్వయంగా తెలుసుకొని ప్రతి అర్జీకి రసీదు ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపుతారని తెలిపారు. వారంరోజుల్లో సమస్య పరిష్కరించేలా సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులకు సూచనలిస్తారని తెలిపారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి వివిధ శాఖల గూడూరు డివిజన్ పరిధిలోని డివిజనల్, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గూడూరు రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విద్యార్థులు ప్రయోజకులైన అనంతరం వారు చదివిన విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాలు అందించాలని అల్యూమినియం అసోసియేషన్ జిఐసిటి అధ్యక్షుడు చంద్రమోహన్ మంగళగిరి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ సిరామిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తాముచదు వుకున్న కళాశాల అభివృద్ధికి శక్తి మేర అసోసి యేషన్ ఆధ్వర్యంలో సహాయంచేశామని, భవిష్యత్తులో కూడా కళాశాల అభి వృద్ధికి సహకారంఅందిస్తామన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యనా రాయణరావు, రిటైర్డ్‌ప్రిన్సిపాల్‌సుబ్బారావు, అసోసియేషన్‌సెక్రటరినక్క సుబ్ర హ్మణ్యం, శ్రీనివాసరావు, ట్రెజరర్ పాండు వేముల, నరసింహులు, సభ్యులు అరుణ్‌కుమార్, రామకృష్ణ, కోట వెంకటేష్, విజయలక్ష్మి, జాలేంద్ర పాల్గొన్నారు.

సమన్వయంతో కృషి చేయాలి / పాశం సునీల్‌కుమార్

గూడూరు రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తెలుగుదేశం తోనే అభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి కలిసి పనిచేస్తామని గూడూరు తెలుగుదేశం ఇన్‌చార్జి పాశం సునీల్‌కుమార్ కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో చిల్లకూరుమండలం బూదనం గ్రామానికి చెందిన అనేకమందిటిడిపిలో చేరారు.వారికి ఆయన కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఒక్కసారి అని నమ్మి వైసీపీని గెలిపించి పోసపోయారని తెలిపారు. తెలుగుదేశం తోనే అభివృద్ధిసాధ్యమని అనేక మంది పార్

ప్రచారంలో దూసుకెళ్తున్న జనసైనికులు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జనసేన విజయాత్రలో భాగంగా ఆదివారం ఎపినీడ్స్ పవన్ కళ్యాణ్ కార్యక్రమంలో భాగంగా 61వ రోజు శ్రీకాళహస్తి పట్టణంలోని బహదూరుపేటలోని కుమ్మర వీధి, కుందేటివారివీధిలో నాయకులు నక్కా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమంను నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోట నిర్వహించారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున వినుతకు జనసైనికులు పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్‌కళ్యాణ్ నాయకత్వం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర ప్రజల పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్‌కళ్యాణ్‌ను ఆదరించాలని, నియోజకవర్గంలో వినుత కోటను ఆశీర్వదవించాలని గాజు గ్లాసు గుర్తుకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. మార్పుకోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. వీధిలైట్లు, డ్రైనేజీ కాలువల సమస్య, చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సమస్యలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ ఇన్‌ఛార్జి తోట గణేష్, నాయకులు నక్కా ప్రసాద్, అఖిల్‌సాయి, రఫి, ఉపాధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, జ్యోతిరాం, ప్రధాన కార్యదర్శి పేటచిరంజీవి, ఐటీ కోఆర్డినేటర్ కావలిశివకుమార్, కవిత, లక్ష్మి, గాయత్రి, రాజ్యలక్ష్మి, పుష్ప, శారద, దుర్గ, పేటచంద్రశేఖర్, రాజేష్ సురేష్, హేమంత్, ఉదయ్, చిన్నమునెయ్య, వంశీ, నితీష్, జనసైనికులు దినేష్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి

.శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పట్టణంలోని హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెల ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులను పంపిణీచేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం 146నెల సేవా కార్యక్రమాలను సంస్థ అధినేత మునీర్‌బాషా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. హెల్పింగ్‌హ్యాండ్స్ సభ్యురాలు శ్రావణి మరియు బాబా ఫరీద్‌లు మాట్లాడుతూ 146 నెలలుగా తమ సంస్థ పట్టణంలోని పేదవారికి ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులను పంపిణీచేస్తూ ఎందరికో ఆదర్శవంతులుగా నిలుస్తున్నారని ఈసంస్థలోతాము భాగస్వామ్యం అవవడం ఎంతో అభినందనీయం అన్నారు. పట్టణంలోని ప్రజలకు చిన్నపాటి సమస్యలు వస్తే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా వారికి ఆర్థిక సాయం అందజేసి వారి జీవనభృతికి సాయం చేస్తున్నామని తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు గరికపాటిరమేష్‌బాబు, హెల్పింగ్‌హ్యాండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటా బిజెపి ఎన్నికల ప్రచారం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పాతనాయుడుపేట రోడ్డులోని 4వ వార్డులో బిజెపి ఎన్నికల ప్రచారంను చేపట్టారు, రాబోవు ఎన్నికల్లో కేంద్రంలో మరోసారి రాష్ట్రంలో ఒకసారి బిజెపి పార్టీ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మోడీ కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అందాయలేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గరికపాటిరమే ష్‌బాబు, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జివి.అమర్‌నాథ్, పట్టన ప్రధాన కార్యదర్శులు వాసుయాదవ్, సుబ్రమణ్యం, పుణ్యండిల్లీకుమార్, ఓబిసి పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

తొట్టంబేడు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నియో జకవర్గ అధ్యక్షులుగా వైవి. రమణయ్య, గౌరవాధ్య క్షులుగా పిళ్ళారిబత్తి నయ్య, ఎస్.అంకయ్య, జి.రాజేంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఎ.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా బి.గోవింద స్వామి, ఉపాధ్యక్షులుగా టి.వెంకటరత్నం, కె.నాగరాజు, కెవి.సుబ్రమణ్యం, ప్రచార కార్యదర్శిగా ఆర్.సుబ్రమణ్యం, యువత అధ్యక్షులుగా ఆకుల గురుమూర్తి, పట్టణ అధ్యక్షులుగా కోనేటి అయ్యప్ప, అధికార ప్రతినిధిగా జి.రాజా, జాయింట్ సెక్రటరీగా కె.ఈశ్వర్, ఎస్.సతీష్, నరేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిలు పి.తిరుపాల్, బి.అయ్యప్ప, జి.కోటి, కె.సురేంద్ర, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్లుగా శేఖర్, గురవయ్య, గౌరవసలహాదారుగా టి.కోటేశ్వరరావు, కె.రాధాకృష్ణయ్య, చిట్టేటి చిన్న, పి.సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా దేశయ్య, రాజేంద్ర, పెంచలయ్య, అశ్వద్దామ, ముని, వెంకటేశ్వర్లు, బాలసుబ్రమణ్యంలను నియమించారు. ఈసందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు వైవి.రమణయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో నిర్మించే ముదిరాజ్ సంఘ భవనం నిర్మాణానికి తొలివిడతగా రూ.5లక్షలు చెక్కును కమిటీ సభ్యులకు అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేస్తుందని రానున్న కాలంలో ముదిరాజ్ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని 20వేల పైచిలుకు ముదిరాజ్ జనాభా ఉన్న నియోజకవర్గంలో రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని నామినేటెడ్ పదవుల్లో ముదిరాజ్‌లు నియమించాలని ప్రత్యక్ష్య రాజకీయ పదవులను ముదిరాజ్‌లకు కేటాయించాలని వివిధ రాజకీయ పార్టీలను కోరారు. అందరు ఐకమత్యంతో ఎలాంటి సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి కృషిచేస్తానని అధ్యక్షులు వై.వి.రమణయ్య తెలిపారు. 2024-24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 550 మార్కులు పైన వచ్చిన ముదిరాజ్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.అనంతరంమండల,గ్రామకమిటీలనునియమించిసంఘబలోపేతానికి కృషిచేస్తామన్నారు.

'యస్' సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తాం..

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

యంగ్ ఎంప్లాయిస్ సోషల్‌సర్వీస్(యస్) సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు సంస్థ అధ్యక్షులు వి.హేమకుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003లో ప్రారంభించిన తమ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రతి ఏడాది జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు అన్నదానంతో పాటు మజ్జిగ పంపిణీచేస్తున్నామని ఇవేకాకుండా బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకుని సుదూర ప్రాంతాల్లో గిరిజన, హరిజన కాలనీల్లో నివాసం ఉంటున్న వారికి కావాల్సిన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. కరోనా సమయంలో ఎంతోమందికి అన్నదానం చేయడంతోపాటు నిరుపేదలుకు నిత్యావసర సరుకులు అందించామన్నారు. తమ సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తినింపి వారిని కూడా సేవా కార్యక్రమాల ద్వారా మళ్ళిస్తుందని ఆశిస్తున్నామన్నారు. త్వరలోనే వృద్ధాశ్రమంను స్థాపించడానికి చర్యలు తీసుకుంటున్నామని, మహిళా సాధికారత కోసం వారికి వివిధ రంగాలైన టైలరింగ్, కలంకారి, ఇతర చేతివృత్తుల్లో శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు పలు పాఠశాలలకు ఆటోమేటిక్ బెల్‌ను అందించామన్నారు. తనతోపాటు సంస్థ సిబ్బంది సహకారం మరువలేనిదని వివరించారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు జి.సాయికిరణ్‌కుమార్, ట్రెజరర్ కె.నారాయణ, కార్యదర్శి ఎస్.ఎం.షరీష్, సంయుక్త కార్యదర్శి పి.శ్రీనివాసులు, సభ్యులు వి.ముఖేష్, ఎస్.సురేష్‌బాబు, కె.సురేష్‌బాబు, ఎ.ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ హైస్కూల్ క్రీడా మైదానం చరిత్ర కలిగిన ప్రదేశం

తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

తిరుపతి ప్రకాశం రోడ్డు నందు ఆదివారం ఉదయం 11 గంటలకు అంబేద్కర్ భవన్‌లో తిరుపతి ఎస్వీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎస్వీ హైస్కూల్ క్రీడా మైదానం చరిత్ర కలిగిన ప్రదేశం అని ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత స్థానంలో ఉంచిన ఘనత ఈ మైదానానికే దక్కుతుందని తెలిపారు. దీనిపై రాబోయే రోజులలో మైదానంలో కట్టడాల నిలిపివేతపై కోర్ట్‌లో స్టే తెచ్చేందుకు పిల్ వేయనున్నట్లు పేర్కొన్నారు. తరువాత పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో క్రీడా మైదానం కోసం ఉత్తతంగా నిరసన కార్యక్రమాలకు రూపాకల్పన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎస్వీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, సభ్యులు తోట లక్ష్మీనారాయణ, కడప రమేష్, ఖాసీం, దేవరాజులు, శ్రీనివాసులు, చిరంజీవి, ప్రతాప్, అంబేద్కర్ భవన్ కోశాధికారి మురళి,సేవసైనిక దళ్ గౌరవ అధ్యక్షులు రెడ్డెప్ప, బాంబినో చంద్ర, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం లక్ష్మీనారాయణుల కళ్యాణం

గంగాధర నెల్లూరు ఫిబ్రవరి 18 ప్రభాత వార్త:

వేపంజేరిలో వెలసి యున్న శ్రీ అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం వేద పండితులు లక్ష్మీనారాయణుల కళ్యాణాన్ని ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించారు.ఈ సందర్భంగా మూల విరాట్‌కు అభిషేకాలు అర్చనలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన బాగ్యాన్ని కల్పించారు. ఆలయ కళ్యాణ మండపానికి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపు గా తీసుకువచ్చారు స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో తిలకించగా వేద మంత్రాలభక్తి శ్రద్ధలతో ఆలయ అర్చకులు నిర్వహించారు.ఆలయ ట్రస్టీ కెఎస్ సుమిత్ర శ్రీధర్ చిత్తూరుకు చెందిన సింధుప్రియా,కీర్తిలు ఉభయ దారులుగా వ్యవహరించారు.

ఇల్లత్తూరులో పైప్‌లైన్‌కు మరమ్మతులు

విజయపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

మండలంలోని ఇల్లత్తూరులో రాజీవ్ టెక్నాలజీ పైప్‌లైన్‌కు కాంట్రాక్టర్ నాగేంద్ర ఆదివారం మరమ్మతులు చేశారు. ఇల్లత్తూరులో తాగునీటి సమస్య అంటూ పత్రికల్లో కథనం రావడంతో స్పందించి మరమ్మతు పనులు నిర్వహించారు. తాగు నీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

స్కావెంజర్స్‌కు పెండింగ్ జీతాలివ్వండి : ఏఐటియుసి

వరదయ్యపాలెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

వరదయ్యపాలెంలోపనిచేస్తున్నమధ్యాహ్నభోజనం కార్మికులు,పాఠశాల స్కా వెంజర్స్ మండల కమిటీ సమావేశం ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గంలో ఉపాధ్యక్షులుచంద్ర ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఏఐటియుసి గౌరవాధ్యక్షులు అంబాకం చిన్నిరాజ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంకార్మికులకు పాఠశాల స్కావెంజర్స్‌కు పెండింగ్‌జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే పాఠశాల స్కావెంజర్స్‌కు పాఠశాల, మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి శానిటైరి మెటీరియట్ చీపురు కట్టలు సకాలంలో ఇవ్వాలని పై సమస్యలు పరిష్కారానికి రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో జ్యోతి మేఘన మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సొంత నిధులతో సర్పంచ్ ఆలయ నిర్మాణం

కేవీబీ పురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

మండలపరిధిలోని తిమ్మసముద్రం పంచాయతీలోని ఎస్టీకాలనీలో గంగమ్మ దేవ తకు గ్రామస్తులు పూజలు నిర్వహిస్తారు. కాలనీలో ఆలయం లేక చిన్నపాటి రేకు లు వేసుకుని గ్రామస్తులు పూజలు నిర్వహించేవారు. అయితే గంగమ్మదేవతకు ప్రతిష్టాత్మకంగా ఆలయం కట్టాలని తిమ్మసముద్రం సర్పంచ్ దొరబాబు నాయుడుని కలసి తెలపడంతో ఆయన చొరవ తీసుకుని ఆదివారం సొంత నిధులతో పనులు మొదలు పెట్టారు.ఆలయాన్ని పూర్తి చేస్తానని సర్పంచ్ దొరబాబునాయుడు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా "షేక్ మస్తాన్"

మైనార్టీ విభాగం పటిష్టతకు ఎంఎల్ఏ చెవిరెడ్డి చర్యలు

చంద్రగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ షేక్ మస్తాన్‌ను నియమిస్తూ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులుఇచ్చారు.ఎంఎల్ఏకిఅత్యంత సన్నిహితుడుగా, అత్యంత నమ్మకస్థుడుగా వున్న మస్తాన్ నియామకంతో మైనారిటీ విభాగాన్నిమరింతపటిష్టంచేయడంతో పాటు మండలంలో పార్టీపురోభివృద్ధికి ఈచర్యలు దోహదపడగలవని భావిస్తున్నారు. పార్టీలో సీనియర్ నాయకు డుగా వున్న ఆయన రాష్ట్ర మైనార్టీ సెల్ విభాగంలోనూ, మండలకోఆప్షన్ సభ్యుడుగానూ, మార్కెట్ యార్డు చైర్మన్‌గానూ సమర్థవంతంగా సేవలందించారు. ఈ నేపథ్యంలో మండలంలో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎంఎల్ఏగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించడమే లక్ష్యంగా మస్తాన్ నియామకం ప్రాధాన్యతను సంతరించుకున్నది.

లీకేజీల అరెస్టు దాతలకు ఆశీర్వాదం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం పై భాగంలో దీర్ఘకాలంగా ఇబ్బంది పెడుతున్న లీకేజీల అరెస్టుకు ముందుకు వచ్చిన పూణేకు చెందిన దాతలను ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి ప్రత్యేకాశీర్వచనాలు,తీర్థప్రసాదాలను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యం లో ఏర్పాటు చేసారు. సుమారు రూ.4కోట్లతో లీకేజీల అరెస్టుకు పూణేకు చెందిన ఉత్తరాదేవి ఛారిట బుల్ మరియు రిసెర్చి ఫౌండేషన్ అధినేత బి.వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులతో వచ్చారు. వారు ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అర్చకుల సూచనల మేరకు మరమ్మత్తుల పనులకు భూమి పూజలు జరిపించారు. ఎంతో కాలంగా ఈ సమస్య జటిలంగా మారుతుంది. సంప్రదాయ పద్ధతిలో మరమ్మత్తులకు రూపకల్పన చేసారు. వారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.స్వామి అమ్మవార్ల శేష వస్త్రాను ఇచ్చి ఏర్పాట్లను ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ ధనపాల్, ఇ ఇ నూకారత్నం, ఇంజనీరింగ్ విభాగం అధికారులు,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

కావమ్మ ఆలయానికి విరాళం

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచగున్నేరి మాజీ సర్పంచ్,పారిశ్రామిక వేత్త బొల్లినేని జగన్నాథం నాయుడు ఆమందూరులో నూతనంగా నిర్మిస్తున్న కావమ్మ మారయ్య ఆలయానికి విరాళాలన్ని అందించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఆలయాలకు జగన్నాథం నాయుడు సిమెంటు స్టీల్, నగదు అందిస్తున్నారు. ఆమందూరు ఆలయానికి 30బస్తాల సిమెంటును ఆలయ నిర్మాణ కర్త ఉడమల పాటి రాజు, ఆమందూరు మాజీ సర్పంచ్ మురుగయ్య,,మునిరాజా గ్రామస్తులు పాల్గొన్నారు.

కోడి పందేలపై పోలీసుల దాడి

శ్రీకాళహస్తి రూరల్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతున్న కోడిపందెముల శిబిరాలపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు.ఆదివారం శ్రీకాళహస్తి మండలం గొల్లపల్లి సమీపంలోని అడవిలో కోడిపందెములు జరుగుతున్నాయనే సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు సిఐ అజయ్‌కుమార్ సారధ్యంలో ఆకస్మిక దాడి జరిపారు.ఈ దాడిలో ఒక బైక్,మూడు సెల్ ఫోన్లు, 9కోళ్ళు, ఐదుగురు శిబిరం వద్ద ఉన్న వారితో పాటు రూ.500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు అజయ్‌కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వివరించారు.

ఏరియా ఆస్పత్రిలో రోగులకు దుప్పట్లు పంపిణీ

.శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ (యస్) సంస్థ ఆధ్వర్యంలోఆదివారంఏరియా ఆస్పత్రిలోని రోగులకు దుప్పట్లు మరియు రొట్టెలు, పండ్లు వితరణ కార్య క్రమాన్ని చేపట్టారు. ఆస్పత్రిలో ఉన్న సు మారు 100 మంది రోగులకు దుప్పట్లు, పండ్లు, రొట్టెలు యంగ్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ సోషల్ సర్వీస్ అధ్యక్షులు హేమకుమార్ మరియు యస్ సంస్థ సభ్యులు రోగులకు అందించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వి.హేమకుమార్ మాట్లాడుతూ మండలంలోని మారుమూల ప్రాంతాల నుంచి ప్రభుత్వాసుపత్రికి వచ్చిన రోగులకు తమ సంస్థ తరపున సేవ చేయడం పూర్వజన్మసుకృతం అన్నారు. మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో దుప్పట్లు,ఇతర సామగ్రిని అందించామన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ మధు, యంగ్ఎంప్లాయిస్ సోషల్‌సంస్థ సభ్యులు సాయికిరణ్, నారాయణ, షరీఫ్, శ్రీనివాసులు, సురేష్, చంద్ర, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

బిజెపి ఎంపి సిఎం రమేష్‌ను కలసిన కోలా

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

బిజెపి రాజ్యసభ సభ్యులు, రాజ్యసభ హౌస్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ సిఎం.రమేష్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం డిల్లీలోని అధికారిక నివాసంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్‌లు కలసి ఆయను పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

తిరుపతి డివిజన్

కరాటే శిక్షణలో గ్రేడింగ్ సాధించిన విద్యార్థులు

సత్యవేడు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

కరాటే విద్యఅభ్యసిస్తున్న విద్యార్థులకు ఆదివారం ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో గోజురై కరాటే డూ ఆకాడెమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య పరిశీలకులుగా హాజరైన అకాడెమీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విల్సన్ రాబర్ట్‌మిల్లర్ కరాటే విద్యార్థుల ప్రతిభను శిక్షణ ద్వారా పరీక్షించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచి శిక్షణ లో ఉత్తీర్ణత సాధించిన 15 మందికి గ్రీన్‌బెల్ట్, 5మందికి ఆరెంజ్ బెల్ట్, 15మందికి ఎల్లో బెల్ట్, 23మందికి వైట్ బిల్ట్‌లతో పాటుగాప్రశంసాపత్రాన్ని అందజేశారు.విద్యార్థులంతాసత్యవేడుకు చెందిన మాస్టర్ భువనేష్ వద్ద గత రెండు సంవత్సరాలుగా కరాటే విద్యను అభ్యసిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్లు గోపి, నిర్మల్, చార్లెస్, శిభి తదితరులు పాల్గొన్నారు.

బీజేపిలో చేరిన ఆరూరు యువకులు

సత్యవేడు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

సత్యవేడు మండల బిజెపిఅధ్యక్షుడు మునిప్రతాప్, మాజీ యంపిటీసి బండారు మోహన్‌బాబు ఆధ్వర్యంలో ఆరూరుకు చెందిన యువకులు ఆదివారం బీజేపిలో చేరారు. దినేష్,శంకర్,ముకుంద, బాబు, శిబిరాజ్, దివాకర్,రఘువరన్, రంజిత్, శ్యామ్, శక్తివేల్ పాటుగా మరికొంత మంది యువకులకు బీజేపి కండువా వేసి మునిప్రతాప్ పార్టీలోకిఆహ్వానిం చారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, నరేంద్రబాబు పాల్గొన్నారు.

నేతలకు ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ

నారాయణవనం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాష్ట్రమాజీ నెడ్‌క్యాప్ ఛైర్మన్, నారాయణవనం మాజీ సర్పంచ్ ఆర్‌డి ఏకాంబర ంగత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు న్న సమాచారం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యేకోనేటిఆదిమూలం ఆదివారం మధ్యా హ్నం ఆయనను పరామరి శ్రించారు.అలాగే కశింమిట్టదళితవాడకు చెందిన తోటి అవనాక్ష మ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతోమృతిచెందగా ఆ కుటుంబాన్నిజడ్పీఫైనాన్స్ కమిటీ మెంబర్, జడ్పీటీసీకోనేటిసుమన్‌కుమార్‌పరామర్శించిఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

తిరువట్యం రోడ్డును బాగు చేయండి : గ్రామస్తులు వేడుకలు

నారాయణవనం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

మండలంలోని తిరువట్యం రోడ్డును బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. నారాయణవనం నుంచి తిరువట్యం మీదుగా పద్మావతీపురం ఎస్టీకాలనీతో పాటు అటవీ ప్రాంతానికి నిత్యంప్రయాణిస్తుంటారు. సుమారు15 ఏళ్లు క్రితం పంచా యతీరాజ్ శాఖ తరపున నారాయణవనం నుంచి తిరువట్యం వరకు తారురోడ్డును వేశారు. ఈ తారురోడ్డును వేసిన తర్వాత ఇప్పటి వరకు మరమ్మతు పనులు చేసింది లేదు.అయితే ప్రస్తుతం ఈ తారురోడ్డుపై తారు లేచిపోవడంతో అడుగ డుగునా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో గుంతల్లో వాహనచోదకులు, పాదచారులు పడిపోతున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి తారురోడ్డు మరమ్మతు పనులు చేయాలని కోరుతున్నారు.

రంగుంట ఎస్టీ కాలనీకి శ్మశానం కేటాయించాలి - సీపీఎం

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

మండల పరిధిలోని తడుకు పంచాయతీ రంగుంట ఎస్టీ కాలనీలో గత 70 సంవత్సరాలుగా ఎప్పటి నుంచే స్మశానం వినియోగించుకుంటున్నామని ఎస్టీ కాలనీ వాసులు తెలిపారు. ఆదివారం తుపాకుల అంకమ్మ మృతి చెందడంతో ఆ మృతదేహాన్ని తీసుకెళ్ళడానికి వెళుతుంటే అక్కడ ఉన్న రైతులు ఆ భూమి తమదని అడ్డుకున్నారని ఎస్టీకాలనీ వాసులు వాపోయారు. అనంతరం సీపీఎం ఆధ్వర్యంలో కార్యదర్శి వెంకటేష్ దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య అక్కడికి వెళ్లి తహసీల్దార్‌కు ఫోన్ చేయగా ఆయన డీటీ స్వరూపను గ్రామ సర్వేయర్ నవీన్‌ని పంపారు. వారు గ్రామస్తులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.దీంతోస్మశానంలోఅంత్యక్రియలుచేశారు.కార్యక్రమంలో సురేష్‌బాబు,బాలయ్య, బీమయ్య, వల్లెమ్మ,నాగమ్మ,కన్నెమ్మ, సుశీల పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాపాడుకుందాం - సీఐటీయూ

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

మోదీ ప్రభుత్వంకార్మికుల అనుకూలమైన చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు కోడ్‌లు తీసుకురావడం దుర్మార్గమని కార్మిక వర్గం ఐక్యమై కార్మిక చట్టాలను కాపాడుకోవాలని ఆదివారం స్థానిక ఉపాధ్యాయుల విశ్రాంతి భవనంలో

నిర్మాణం పూర్తిచేశారు.. ప్రారంభం మరిచారు...!

ముందు చూపులేని ఇంజనీరింగ్ అధికారులు

శ్రీకాళహస్తి స్వర్ణముఖి ఒడ్డున మరుగుదొడ్ల నిర్మాణం దృశ్యం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 పభాతవార్త

భక్తులు భక్తి భావంతో అందిస్తున్న నిధులను భక్తుల సదుపాయాలకు సద్వినియోగం చేయాల్సిన అధికారులు, పాలకులు ముందు చూపులేని తనంతో చూపుడుకే పరిమితమౌతున్నాయి. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన సన్నిధి వీధి మరుగుదొడ్ల మురికి నీరు ఎటు పోవాలో నిర్ధారించుకోక నిర్మించటంతో పవిత్ర సువర్ణముఖి నదిలో మరుగుదొడ్ల నీట్టితో కలుషితమౌతుందనే భావంతో ఆగింది.

లక్ష్యం మంచిదే: ఆచరణే ప్రశ్నార్థకం:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు మరుగుదొడ్ల సదుపాయం లేకుండా తిప్పలు పడుతున్నారు.ఎన్నో సార్లు ఇక్కడకు వచ్చే భక్తులకు కనీసం మరుగుదొడ్లు నిర్మించాలనే అంశం సుమారు 20 సంవత్సరాలుగా ప్రకటనలకే పరిమితమైంది. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి మరుగుదొడ్ల సదుపాయం కల్పించారు. దాంతో కొత్తగా నియమించిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులతో చర్చించారు. దేవస్థానం అధికారులను ఒప్పించి కొత్తగా శాశ్వత ప్రాతిపదికపై 120 మరుగుదొడ్లను దేవస్థానం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సన్నిధివీధి,టూరిస్టుబస్టాండు స్వర్ణముఖి నది ఒడ్డున ఏర్పాటు చేశారు.నిర్మాణాలు పూర్తి అయ్యాయి. కానీ ఇంజనీరింగ్ అధికారులు ముందు జాగ్రత్త లేకపోవటంతో ఏడాది దాటినా ప్రారంభానికి నోచుకొని పరిస్థితి చోటు చేసుకుంది.రూ.34 లక్షలతో నిర్మించిన సన్నిధివీధిలోని మరుగుదొడ్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

ముందు చూపులేని ఇంజనీరింగ్ విభాగం:

ఈ సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానంకు వచ్చే భక్తులు ఎంతో కాలంగా మరుగుదొడ్ల సదుపాయం లేకతల్లడిల్లుతున్నారన్నారు. గతంలో తెలుగుదేశం మున్సిపల్ చైర్మెన్ హంగామాగా మరుగుదొడ్ల నిర్మాణానికి శిలాఫలకం వేసారు. కానీ నిర్మాణం జరగలేదు. మరి ఆ నిధులు ఏమయ్యాయో ఏమో ముక్కంటీశునికే ఎరుక.రూ.కోటితో 120 గదుల మరుగుదొడ్లను నిర్మించారన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తుడు దివ్యక్షేతంలో అడుగుపెట్టినది మొదలు అందుబాటులో మరుగుదొడ్లను ఏర్పాటు చేసామన్నారు. జలవినాయకుని ఆలయం సమీపంలో రూ.32లక్షలతో,రాజగోపురం వద్ద రూ.33 లక్షలు టూరిస్టుబస్టాండు వద్ద రూ.18లక్షలతోమరుగుదొడ్లును నిర్మిస్తున్నామన్నారు. మరుగుదొడ్లను మహాశివరాత్రి నాటికి అందుబాటులో తెచ్చే విధంగా పనులు చేస్తున్నామన్నారు. గతంలో శివరాత్రికి మొబైల్ మరుగుదొడ్లను ఉపయోగిస్తూ ఇబ్బంది పడే వారమన్నారు. కానీ ప్రస్తుతం శాశ్వత మరుగుదొడ్లను ఏర్పాటు చేసామన్నారు.మహిళలు, వృద్దులు, చిన్నబిడ్డలు ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేయాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ శాఖకు ఆదేశించారు.కానీ ఇంజనీరింగ్ శాఖ నిర్లక్ష్యమో? జవాబుదారి తనం లేకపోవటమో కానీ అవుట్‌లెట్ సమస్యను పట్టించుకోకుండా నిర్మించేసారు. ఏడాదిగా బీగాలు వేసి పెట్టుకున్నారు.ఇలా భక్తులు అభివృద్ధికి అందిస్తున్న నిధులను ఇంజనీరింగ్ అధికారుల ముందు చూపు లేని తనంతో దుర్వినియోగం అవుతుంది. మరి ఈ నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యత వహిస్తారు? ముందు చూపులేని ఇంజనీరింగ్ అధికారులా? పరుగులు తీయించిన పాలకులా? అనేది ముక్కంటీశునికే ఎరుక.

పివి పురంలో హోరెత్తించిన జల్లికట్టు

పట్టీల కోసం యువకుల కుస్తీ

రామచంద్రాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: పివిపురంలోఆదివారం జరిగినజల్లికట్టు ఉత్సవాలు హోరెత్తించాయి. పట్టీల కోసం యువకులు కుస్తీ పట్టారు. రైతులు ఉదయాన్నే పశువులను శుభ్రం చేసి విశేష అలంకరణ గావించారు. పశువుల కొమ్ములకు పట్టీలను కట్టి యువకుల మధ్యకు విడిచిపెట్టి డప్పులతో బెదిరించారు. పశువులకు కట్టిన బహుమతులను సొంతం చేసుకోవడానికి యువకులు పోటీపడ్డారు. ఈ క్రమంలో పలువురు యువకులకు స్వల్పగాయాలయ్యాయి. జల్లికట్టు తిలకించడానికి విచ్చేసిన ప్రేక్షకులకు గ్రామస్థులు అన్నదానం చేశారు.

వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం స్వామి, అమ్మవార్లు నాగ వాహనంపై ఊరేగించారు. ఉదయం ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఉభయ దాత పుత్తూరుకు చెందినఅగత్తేశ్వర గోత్రం వారు వ్యవహరించారు.రాత్రి నాగవాహనంపైస్వామి, అమ్మవార్లను పురవీధుల్లో ఊరేగించారు. ఉభయ దాతగా ఏ.పి.సెల్వరాజ్, రమణి సెల్వరాజ్(చెన్నై) వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సుందరం, ఆలయ అర్చకులు రవిచంద్రన్ గురుకుల్, శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

25న కూపుచంద్రపేటకు రాముడొస్తున్నాడు..

తిరుపతి క్రీడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

తిరుపతి శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలోని స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఫిబ్రవరి 25వ తేదిన కూపుచంద్రపేట గ్రామానికి ఊరేగింపుగా తీసుకెళ్లనున్నారు. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి వారి ఉత్సవమూర్తులు ఉదయం 6 గంటలకు ఆలయం నుండి ఊరేగిం పుగా బయల్దేరి తిరుపతికి 8 కిలోమీటర్ల దూరంలో గల కూపుచంద్రపేటకు ఉదయం 9.30 గంటలకు చేరుకుంటారు. అనంతరం స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఊంజల్ సేవ, సాయంత్రం 5 గంటలకు గ్రామోత్సవం నిర్వహించి, తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ఉదయం సాయంత్రం జరిగే స్వామి వారి ఊరేగింపు టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, ద్యాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు నిర్వహిస్తారు.

శివయ్యసేవలో న్యాయమూర్తి

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిథుల తాకిడి పెరుగుతోంది. ఆదివారం హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ రామంచంద్రరావు కుటుంబ సభ్యులతో స్వామి అమ్మ వార్ల సేవకు వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఇఒ నాగేశ్వర రావు ఆదేశాలతో ప్రోటోకాల్ ఎఇఒ సతీష్‌మాలిక్ వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనాలు చేయించారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు.

వన్నెకుల క్షత్రియ ఉన్నతికి తోడ్పడిన సిఎం జగన్

తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

వన్నెకుల క్షత్రియ ఉన్నతికి తోడ్పడిన సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తాము వెన్నుదన్నుగా ఉంటామని, రానున్న ఎన్నికల్లో తామంతా వైసిపికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తామని ఎమ్మెల్సీ డా. సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. శ్రీకాళ హస్తి నియోజకవర్గానికి సంబంధించిన వన్నెకుల క్షత్రియ సోదరులతో ఎమ్మెల్సీ డా. సిపాయి సుబ్రమణ్యం ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వన్నెకుల క్షత్రియ సోదరులకు నామినేటెడ్ పదవుల్లో అగ్రస్థానం కల్పించడం సంతోషంగా ఉందని, రానున్న ఎన్నికల్లో వైకాపాకు అండగా నిలవాలని సిపాయి సుబ్రమణ్యం కోరారు.

వైసిపిని సాగనంపేందుకు సిద్ధంగా ఉండండి

-గాలి భానుప్రకాశ్

టిడిపి తీర్థం పుచ్చుకున్న 30 కుటుంబాలు

విజయపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

వైసిపిని ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా వుండాలని తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాశ్ అన్నారు. ఆదివారం మండలంలోని మల్లారెడ్డి కండ్రిగలో జనసేన నాయకుడు సమరసింహారెడ్డి, టిడిపి నాయకుడు నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మల్లారెడ్డికండ్రిగ, ఎస్టీ కాలనీ, ఆదిఆంధ్రవాడ, బిసి కాలనీల్లో కాంగ్రెస్, వైసిపిల నుంచి సుమారు 30 కుటుంబాలు గాలి భానుప్రకాశ్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గ అభివృద్ధి, తమ పిల్లల భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలన్నారు. నగరి నియోజకవర్గాన్ని దోపిడీదారుల నుంచి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బటన్ నొక్కానంటూ ముఖ్యమంత్రి పదేపదే గొప్పలు చెప్పుకుంటారని, గ్రామాల్లో కరెంట్, రోడ్లు, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వరి పంట వేసే సమయంలో కరెంట్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంటలు ఎండిపోయే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పార్టీ సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను అందించి తనను ఆదరించాలని కోరారు. అనంతరం పలువురు వైసిపికి చెందిన నాయకులు భానుప్రకాశ్ సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో ఎపి పంచాయతీరాజ్ చాంబర్ జిల్లా అధ్యక్షుడు చుక్కా ధనంజయులు యాదవ్, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్‌రాజు, బాబుయాదవ్, నాయకులు మణిరాజు, దశరథరాజు, వేణుగోపాలనాయుడు, శివలింగం, రాఘవరాజు, మునిశేఖర్‌శెట్టి, నాథముని, నాగరాజురెడ్డి, సమరసింహారెడ్డి, రాజేంద్రరాజు, బెంజమిన్, సుధాకర్‌రాజు, బాబు, కపిల్, జనసేన నాయకులు గోవర్ధన్, మునిరత్నం, సుబ్రమణ్యం, గజపతి, పొలసాని దినేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుచ్చి వాహనంపై "రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు"

29 నుండి మార్చి 8 వరకు కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

ఈ నెల 22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

చంద్రగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం రోహిణీ నక్షత్రాన్ని పురస్కరించుకుని రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడుబంగారు తిరుచ్చిపై తిరుమాడవీధులలో విహరిస్తూ భక్తులను దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామి వారికి నిత్యకైంక ర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఒ వరలక్ష్మి, ఏఈఓయం. గోపినాద్,సూపరింటెండెంట్ తేనెపల్లి వెంకట స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

-శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీకల్యాణవెంకటేశ్వర స్వామి వారి ఆల యంలో ఈ నెల 22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి) నిర్వ హించనున్నట్లు టిటిడి పిఆర్‌ఓ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ శుద్ధి గావించడం సంప్రదాయంగా వస్తున్నది.

-ఈ నెల 29 నుండి మార్చి 8 వరకు ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజ నంను పురస్కరించుకుని 22న ఆలయంలో స్వామివారిని సు ప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాది నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

షార్ట్ సర్క్యూట్‌తో చెరకు తోట దగ్ధం

లక్ష ఆస్తి నష్టం

వెదురుకుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెరకు దగ్ధమై లక్ష రూపాయాలు ఆస్తి నష్టం సంభవించినట్లు రైతులు ఆదివారం తెలిపారు. రైతుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి .... మండలంలోని తిరుమయ్యపల్లె పంచాయితీ పరిధిలోగల బాలుపల్లెలో జగన్నాధ రెడ్డిచ నాగి రెడ్డిలకు చెందిన చెరకు తోట విద్యుత్ షార్టు సర్క్యూట్ ప్రమాదంలో కాలిబూడిదైయిందన్నారు. చెరకు తోట సమీపంలో వెళ్ళుతున్న విద్యుత్ తీగల నుంచి నిప్పు రవ్వలు రాలి చెరకు తోట కాలిపోయిందన్నారు. మంటలు చేలరేగడం గుర్తించి అర్పడంకు ప్రయత్నం చేసిన ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. చేతికవచ్చే దశలో అగ్నికి ఆహుతి కావడంతో ఏడాదిగా పెట్టిన పెట్టుబడులు బూడిదపాలైయిందని ఆవేదన చెందారు. చెరకు క్రాషింగ్ చేసే సమయంలో పంట చేతివచ్చిన దశలో విద్యుత్ ప్రమాదంతో కాలిపోయిందన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి పంట నష్టం అంచనవేసి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

కాణిపాకంలో నిత్య భజనలు పున:ప్రారంభించాలి

-వేలాది మంది కళాకారుల ప్రదర్శనలు

కాణిపాకం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం దేవస్థానంలో నిత్య భజనలు ప్రారంభించాలని జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు మురళి డిమాండు చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం దేవస్థానం వద్ద గతంలో వలె నిత్య భజనలు పున:ప్రారంభించి, నిత్య భజనలకోసం ప్రత్యేక వేధిక ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా వున్న వేలాదిమంది వివిధ రకాల కళాకారులు స్థానిక అగరంపల్లె క్రాస్ నుండి దేవస్థానం మాడావీధుల్లో ప్రదర్శలిస్తూ కళానైవేద్యం సమర్పించారు.అనంతరం స్థానిక ఆస్థాన మండపంలో నిర్వహించిన సమావేశంలో బంగారు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో నిరంతర నామ సంకీర్తనలు జరుగుతున్నా కాణిపాకం దేవస్థానంలో జరుపకపోవడం బాధాకరమన్నారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోన్‌రావు మాట్లాడుతూ కాణిపాకం దేవస్థానంలో నిత్య భజనల కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయాలని దేవస్థానం వారు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అలాగే అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి మాట్లాడుతూ స్వామీవారి చెంత నిత్య నామ సంకీర్తన జరపాలనే కళాకారుల మనోవాంఛను దేవస్థానం మన్నించి వెంటనే ప్రత్యేక వేదిక ఏర్పాటుచేయాలని కోరారు. ఈసందర్భంగా ఆలయ ఏఈఒ హరిమాధవరెడ్డి మాట్లాడుతూ కళాకారుల సమస్యలను ఆలయ ఛైర్మన్, ఈఒ దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నాగరాజు, జిల్లా కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి రాజేంద్రనాయుడు, నాయకులు సునీత, భువనేవ్వరమ్మ, రాజేంద్ర, సుదర్‌రాజ్, బజన బృందం లీడర్లు, కళాకారులు పాల్గొన్నారు.

ముద్దుకృష్ణమ హయాంలోనే పుత్తూరు అభివృద్ధి

గాలి భానుప్రకాశ్

పుత్తూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

తన తండ్రి దివంగత గాలి ముద్దుకృష్ణ మనాయుడు హయాంలోనే పుత్తూరు అన్ని విధాలా అభివృద్ధి చెందిందని తెలుగు దేశం పార్టీ నగరి నియో జకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాశ్ అన్నారు. ఆదివారం మునిసిపాలిటీలోని 18వ వార్డులో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన తండ్రి ఎమ్మెల్యే, మంత్రిగా పుత్తూరులో అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. పట్టణ ప్రజలకు ఎంతో సౌకర్యంగా వుండే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జిలను నిర్మించారని తెలిపారు. పుత్తూరు ప్రధాన రహదారితో పాటు, చిత్తూరు - పుత్తూరు రోడ్డు తదితర అన్ని రోడ్లు ముద్దుకృష్ణమ హయాంలోనే వేసినవేనని తెలిపారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మాణంతో పట్టణంలో భూగర్భ జలాల మట్టం పెరిగి పుత్తూరులో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. బిసి, ఎస్సీ హాస్టళ్లు, పలు ఉన్నత పాఠశాలలకు అదనపు తరగతి గదులు నిర్మించి ప్రభుత్వ పాఠశాలలను సౌకర్యవంతంగా తీర్చిదిద్దారని తెలిపారు. తన తండ్రి అడుగుజాడల్లోనే తాను కూడా పుత్తూరు అభివృద్ధికి పాటుపడతానని, ప్రజలు వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎన్.ఎన్.ధనపాల్, మునిసిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ ఆనంగి ఆనంద్, ముస్లిమ్ మైనార్టీ నాయకుడు భాజా పీర్ తదితరులు పాల్గొన్నారు.

ఫెస్టివల్ ఆఫీసర్‌గా తిరుపతి ఆర్‌జెసి

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలోనిర్వహించేమహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకాధి కారిని నియమించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో వారు ఏర్పాట్లు భక్తుల సదుపాయాలు పరిశీలించిలోటు పాట్లను సరిదిద్ది సుదర్శనం భాగ్యం కల్పించ డానికి సహకరిస్తారు. ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఛీఫ్ పెస్టివల్ ఆఫీసర్‌గా గతంలో ఇక్కడ ఇఒగా పని చేసిన భ్రమరాంబనునియమించారు. అయితే ఆమె ఎందుకో నిరాక రించినట్లు సమాచారం. ఇక్కడి ఇఒగా ఎన్నికల బదిలీలల్లో భాగంగా కడప డిఆర్‌ఓగా పని చేసిన ఎస్ వి నాగేశ్వరరావును నియమించారు. ఆయన ఈ పదవికి కొత్త కాబట్టి అనుభవం గల అధికారిని నియమించారు. అయితే ఇక్కడి వాతావరణ పరిస్థితిపై అవగాహన ఉన్న భ్రమరాంబ తిరస్కరించినట్లు చర్చించుకుంటున్నారు.ఆమెకు బదులు తిరుపతి ఆర్‌జెసిగా పని చేస్తున్న సత్యనారాయణ మూర్తిని చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా నియమించినట్లు ఆలయంలో చర్చించుకకుంటున్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్నఈ ఏడాది శివరాత్రి కీలకమైనది. అయితే ఇప్పటికే గతంలో ఇక్కడ పని చేసిన ఇఒ కె.యస్ రామారావు శివరాత్రి పనులకు సంబంధించి అనుమతిలిచ్చారు.అయితే ఒక్క రోజు పూల డెకరేషన్‌కు బెంగుళూరుకుచెందిన కాంట్రాక్టర్ రూ.84లక్షలు కావాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై మాత్రం రామారావు రూ.40లక్షల కన్నా అధికంగా ఇవ్వలేమనే విధంగా సూచించినట్లు చర్చించుకుంటున్నారు.

భక్తజన సంద్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం

బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయం భక్తులతో నిండింది. ఆదివారం కొండ దినం కావడంతో రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడు తదితర ప్రాంతాల వారు తరలిరావడంతో యాత్రీకుల రద్దీ అధికమైంది. ఉదయాన్నే వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం అలంకరణ గావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి కూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. వేసవిని దృష్టిలో వుంచుకొని ముందస్తుగా పలు చోట్ల మంచినీటి సౌకర్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఛేర్మన్ నాగరాజురెడ్డి, ఇఒ చంద్రమౌళి, ఆలయ అర్చక, అధికార, సిబ్బంది భక్తులకు సేవలందించారు.

చెక్కపట్టీల కోసం గిత్తలతో కుస్తీ

వెదురుకుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

మండలంలోని కొమరగుంట సచివాలయం పరిధిలోని సద్దికూళ్ళపల్లెలో ఆదివారం కనుమ పండుగ పురష్కరించుకుని జరుపుకునే పశువుల పందెల పోటీలను నిర్వహించారు. అల్లె వద్ద గిత్తలను పోటీలకు వదలడంతో యువకులు ఉత్సహంగా బరిలోకిదిగి చెక్కపట్టీల కోసం కుస్తీపడ్డారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జరుపుకునే గిత్తల కుస్తీ పందెలను చేపట్టారు.సద్దికూళ్ళపల్లెకు చెందిన యువకులు గ్రామంను రంగు పేపర్లు, మాడితోరణాలతో అందంగా ముస్తాబు చేశారు. రైతులు తమ కొడిగిత్తలకు కొమ్ములు చెక్కి రంగులు వేసి వివిధ అంకరణతో ముస్తాబు చేయడంతో పాటు కొమ్ములకు తమ ఇష్టామైన రాజకీయ నాయకులు, దేవుళ్ళ, సినిమా హిరోల చిత్రాలతో కూడిన చెక్కపట్టీలను కట్టించి అలంకరించారు. కొందరు రైతులు గిత్తలకు టవల్, నగదు బహుమతులు కట్టి పోటీకి దించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి గిత్తలను పందెలకు తీసుకురావడం జరిగింది.అల్లె వద్ద కుస్తీకి సిద్దమైన యువకులు ఉత్సహంతో ఊలలు, కేరింతల నడుమ పౌరుషంతో పోటీలకు దిగడంతో గ్రామస్థులు గిత్తలను వదలి పెట్టారు. రెంటించిన పౌరుషంతో గిత్తలు జనంను చీల్చుకుంటు దప్పుల దరువులు మధ్య పరుగులు తీశాయి. యువకులు పట్టుజారకుండా గిత్తలను పట్టుకోవడంకు ప్రయత్నాలు చేశారు. కొన్ని గిత్తలు దొరకగా మరికొన్ని గిత్తలను జనం మధ్య పరుగులు తీశాయి. చెక్కపట్టీలు దక్కించుకున్న యువకులు కేరింతలు కొట్టి, విజయదరహాసంతో ఊగిపోయారు. చెక్కపట్టీల కోసం యువకుల మధ్య ఘర్షణలు తోపులాటలు జరిగాయి. కాగా మరో గిత్తలు గుంపు పరుగులు తీస్తుండంతో తోపులాటలు వదలి పట్టుకోవడంకు ప్రయత్నాలు చేస్తారు. పోటీలు ఆద్యంతం రసవత్తంగా సాగాయి. చెరుదుమదురు సంఘటనలు మినహా పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగాయి. పోటీలలో గిత్తలను నిలువరించే ప్రయత్నంలో కొందరు యువకులు చిన్నచిన్న గాయాలు పాలైవడం జరిగింది. చుట్టుప్రక్కాల మండలాలు, తిరుపతి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పోటీలు తిలకించడంకు జనం రావడంతో పల్లెకు సంక్రాంతి శోభసంతరించుకుంది.వీక్షకులకు గ్రామస్థులు కావలసిన మంచినీటి, భోజన సదుపాయలు కల్పించారు.